## ** " శ్రీమద్భగవద్గీత " – అఖండ పారాయణమ్ **

## ॥ 14.12.2021 – కార్యక్రమ ప్రారంభంలో ... ॥

## ॥ శ్రీ అన్నమాచార్యుల వారి సంకీర్తన ॥

01. పల్లవి : తెలిసితే మోక్షము తెలియకున్న బంధము ।
కల వంటిది బతుకు ఘనునికిని ॥

॥ తెలిసితే ॥

02. చరణం : అనయము సుఖమేడది అవల దుఃఖమేడది ।
తనువు పై ఆశలేని తత్వమతికి ।
పొనఁగితేఁ పాపమేది పుణ్యమేది కర్మమందు ।
వొనర ఫలము నొల్లన యోగికిని ॥

॥ తెలిసితే ॥

03. చరణం : తగిన అమృతమేది తలఁపఁక విషమేది ।
తెగి నిరాహారియైన ధీరునికిని ।
పగవారనఁగా వేరే బంధులనఁగా వేరే ।
వెగటు ప్రపంచమెల్ల విడిచే వివేకికి ॥

॥ తెలిసితే ॥

04. చరణం : వేవేలు విధులందు వెఱపేది మఱపేది ।
దైవము నమ్మినయట్టి ధన్యునికిని ।
శ్రీ వేంకటేశ్వరుఁడు చిత్తములో నున్నవాఁడు ।
ఈవలేది ఆవలేది ఇతని దాసునికి ॥

॥ తెలిసితే ॥

– – –

## ** " శ్రీమద్భగవద్గీత " – అఖండ పారాయణమ్ **

## ॥ 14.12.2021 – కార్యక్రమం ముగింపులో – శ్రీకృష్ణాష్టకమ్ ॥

01. వసుదేవ సుతం దేవం కంస చాణూర మర్దనమ్ ।
దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

02. అతసీ పుష్ప సంకాశం హార నూపుర శోభితమ్ ।
రత్న కంకణ కేయూరం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

03. కుటిలాలక సంయుక్తం పూర్ణచంద్ర నిభాననమ్ ।
విలసత్ కుండలధరం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

04. మందార గంధ సంయుక్తం చారుహాసం చతుర్భుజమ్ ।
బర్హిపింఛావ చూడాంగం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

05. ఉత్ఫుల్ల పద్మపత్రాక్షం నీల జీమూత సన్నిభమ్ ।
యాదవానాం శిరోరత్నం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

06. రుక్మిణీ కేళి సంయుక్తం పీతాంబర సుశోభితమ్ ।
అవాప్త తులసీ గంధం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

07. గోపికానాం కుచద్వంద కుంకుమాంకిత వక్షసమ్ ।
శ్రీనికేతం మహేష్వాసం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

08. శ్రీవత్సాంకం మహోరస్కం వనమాలా విరాజితమ్ ।
శంఖచక్ర ధరం దేవం కృష్ణం వందే జగద్గురుమ్ ॥

09. కృష్ణాష్టక మిదం పుణ్యం ప్రాతరుత్థాయ యః పఠేత్ ।
కోటిజన్మ కృతం పాపం స్మరణేన వినశ్యతి ॥

– – –